# 2024(1)THCR
## తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్
## గౌరవనీయ న్యాయమూర్తి కె. లక్ష్మణ్
## మరియు
## గౌరవనీయ న్యాయమూర్తి పి. శ్రీ సుధ
## క్రిమినల్ అప్పీల్ No.493/2014
## తీర్పు తేదీ 06-02-2024

**ఉదహరించిన కేసులు :-**

1. (2000) 5 SCC 197
2. AIR 1987 SC 1080
3. (2002) 9 SCC 86
4. (1996) 1 SCC 490
5. (1996) 2 SCC 384
6. MANU/TL/0331/2020
7. (1983) 3 SCC 217
8. (2018) 17 SCC 658
9. (2020) 10 SCC 573
10. (2010) 8 SCC 191
11. (2005) 3 SCC 594
12. (1996) 2 SCC 384
13. (1993) 2 SCC 622
14. (2010) 2 SCC 9
15. (2011) 7 SCC 130
16. (2012) 8 SCC 21
17. 2020 SCC OnLine Guj. 114
18. SMW (Cri.) No.04 of 2019 decided on 18.12.2019
19. (2009) 16 SCC 69
20. (2004) 1 SCC 421
21. (2013) 14 SCC 643
22. 2006 AIR SCW 6424
23. AIR 1977 SC 1307
24. 2001 (2) ALD (Crl.) 706 (SC)
25. (2019) 2 SCC 703

**అప్పీలుదారు తరపున న్యాయవాది: A. ప్రభాకర్ రావు**

**ప్రతివాది తరపున న్యాయవాది : ముత్యాల మురళీధర్, అదనపు ప్రభుత్వ న్యాయవాది**

**తీర్పు**: *(గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ కె. లక్ష్మణ్ వెలువరించారు)*

అప్పీలుదారులు-నిందితులు నెం.1 మరియు 2ల తరపున న్యాయవాది శ్రీ ఎ. ప్రభాకరరావు మరియు ప్రతివాది తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ముత్యాల మురళీధర్ వాదనలు వినిపించారు.

**2.** స్పెషల్ జడ్జ్ , లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం-కమ్-I అదనపు సెషన్స్ జడ్జి, వరంగల్ (సంక్షిప్తంగా 'ట్రయల్ కోర్టు') స్పెషల్ S.C.No.3/2013లో తేదీ.28.03.2014 నాటి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ, ఈ అప్పీల్ దాఖలు చేయబడింది.

**3.** ఇక్కడ అప్పీలుదారులు పైన పేర్కొన్న స్పెషల్ S.C.No.3/2013లో 1 మరియు 2 నిందితులుగా ఉన్నారు. అందువల్ల, సౌలభ్యం కోసం, స్పెషల్ S.C.No.3/2013లో తెలుపబడినట్లుగా వారిని నిందితులుగా ప్రస్తావిస్తాము.

**4.** పైన పేర్కొన్న తీర్పును ప్రకారం, సెషన్స్ జడ్జి భారత శిక్షాస్మృతి సెక్షన్(IPC) 366, 376 D మరియు 506 మరియు 34, (క్రిమినల్ లా (సవరణ) చట్టం , 2013) మరియు సెక్షన్ –5 (g) మరియు 6 లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం , 2012 నిందితులు నెం.1 మరియు 2 లను దోషులుగా నిర్ధారించారు. తదనుగుణంగా వారికి జీవిత ఖైదు మరియు అందులో పేర్కొన్న ఇతర శిక్షలను విధించారు.

**5. ప్రాసిక్యూషన్ యొక్క కేసు ఈ క్రింది విధంగా ఉంది:**

i) P.W.1, బాధిత బాలిక , వయస్సు 15 సంవత్సరాలు మరియు ఫిర్యాదుదారు , అయితే P.Ws.2 మరియు 3లు ఆమె తల్లిదండ్రులు మరియు P.W.4 ఆమె వదిన . వారు నాగారం గ్రామానికి చెందినవారు కాగా, నిందితులిరువురు కూడా అదే గ్రామానికి చెందినవారు. నిందితుడు నెంబరు 1, P.W.5 యొక్క అల్లుడు, బాధిత బాలిక తల్లి యొక్క సోదరి PW.5 అంటే నిందితుడు నెం.1 బాధిత బాలికకు వరుసకు బావ.

ii) నిందితులు Nos.1 మరియు 2, P.W.1–బాధిత బాలికపై చెడు దృష్టితో, ఆమెపై తమ లైంగిక వాంఛను నెరవేర్చుకునే అవకాశం కోసం వేచి చూస్తున్నారు;

iii) తేదీ 14.03.2013న, P.W. 2 మరియు LW.4, బాధిత బాలిక సోదరుడు, బాధిత బాలికను మరియు ఆమె తండ్రి (PW.3) తో పాటు ఇంట్లో వదిలి వేములవాడ ఆలయానికి వెళ్లారు. ఈ విషయాన్ని నిందితు లు తెలుసుకుని, వారి యొక్క కోరికను నెరవేర్చుకునేందుకు ఈ అవకాశాన్ని వాడుకున్నారు;

iv) తదనుగుణంగా, తేదీ 15.03.2023న రాత్రి సుమారు 22::00 గంటలకు, బాధితురాలిని తన అత్త ఇంట్లో (PW.5) నిద్రించమని చెప్పి, PW.3 వ్యవసాయ పోలానికి నీరు మళ్లించడానికి వెళ్ళాడు. బాధిత బాలిక PW.5 ఇంటికి వెళ్లింది, దానిని ఆసరాగా తీసుకుని ఆమె నిద్రిస్తున్నప్పుడు, అదే రోజు రాత్రి అంటే సుమారు 1::00 గంటలకు, నిందితుడు నెం. 1 మరియు 2 లు PW.3 వద్దకు వెళ్లి, అతనికి పావు

సీసా(క్వార్టర్ బాటిల్) ఇచ్చి, అతన్ని భారీగా మద్యం తాగేలా చేశారు మరియు అతనిని తన పొలానికి పంపారు.

v) తరువాత, నిందితులు Nos.1 మరియు 2 తమ రిజిస్ట్రేషన్ No.AP 36AF 7039 (స్ప్లెండర్ ప్లస్) గల మోటారు సైకిల్ పై PW. 5 ఇంటికి వెళ్లి, ఆమెను మేల్కొల్పి, బాధిత బాలిక తండ్రి భారీగా మద్యం సేవించి ఇబ్బంది పెడుతున్నాడని, వారి యొక్క ఇంటి తాళాలు దొరకడం లేదని చెప్పారు.

vi) తదనుగుణంగా, నిందితులు Nos.1 మరియు 2 అబద్ధాలు చెప్పి, బాధితురాలిని తమతో పంపమని PW.5 తో చెప్పి, తమ మోటారుసైకిల్ పై ఆమెను తన ఇంటికి తీసుకెళ్లి బలవంతంగా తాళం తెరిపించి మరియు ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు.

vii) నిందితులు Nos.1 మరియు 2లు ఆమె నోటిలో గుడ్డలను కుక్కి, ఆమెను మంచం మీద పడేసి, ఆమె పంజాబీ దుస్తులను చింపివేసి, బలవంతంగా ఆమె లోదుస్తులను తొలగించి, నిందితుడు నెం.1 ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితుడు నెం.1 ఆమెపై అత్యాచారం చేస్తున్నప్పుడు, నిందితుడు నెం. 2 ఇంటి వెలుపల నిలబడి ఎవరైనా వస్తున్నారా అనే విషయాన్ని గమనిస్తున్నాడు . అప్పుడు, నిందితుడు నెం. 1 తన స్నేహితుడు అయిన నిందితుడు నెం.2 ని కూడా మైనర్ బాలికపై అత్యాచారం చేయమని చెప్పాడు. తదనుగుణంగా, నిందితుడు నెం. 2 కూడా బాధిత బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు.

viii) PW.1 పై అత్యాచారం చేసిన తరువాత, నిందితులు Nos.1 మరియు 2, ఆమెను ఈ విషయం గురించి ఎవరికైనా చెబితే చంపేస్తామని తీవ్రముగా బెదిరించి, ఇంటి నుంచి వెళ్లిపోయారు

ix) అదే రోజు, అర్ధరాత్రి PW.3 వచ్చి ఇంట్లో పడుకున్నప్పుడు, ఆమె జరిగిన సంఘటన గురించి అతనికి తెలియజేయలేదు;

x) తేదీ 17.03.2013 న, PW.2, LW.4 మరియు PW.6, తల్లి, సోదరుడు మరియు వదినలు వేములవాడ ఆలయం నుండి తిరిగి వచ్చినప్పుడు, PW. 1 ఆమెపై నిందితులు

చేసిన అత్యాచారం గురించి వారికి తెలియజేసింది. దానిపై, ఆమె కుటుంబ సభ్యులు PW. 1 ని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి Ex.P1-ఫిర్యాదు చేశారు, నిందితుడు Nos.1 మరియు 2పై హసన్పర్తి పోలీస్ స్టేషన్ లో IPC సెక్షన్లు-376 ( g) మరియు 506 తో పాటు 34 కింద క్రైమ్ No.41/2013 లో కేసు నమోదు చేయబడింది , మరియు దర్యాప్తు అధికారి దర్యాప్తు చేపట్టారు;

xi) దర్యాప్తు సమయంలో, పోలీసులు సాక్షులను విచారించారు, వారి వాంగ్మూలాలను నమోదు చేశారు, బాధిత బాలిక జనన ధృవీకరణ పత్రాన్ని కూడా సేకరించారు మరియు బాధిత బాలిక మైనర్ అని మరియు ఆమె వయస్సు 15 సంవత్సరాలు అని తెలిసినది;

xii) PW.10-వైద్య అధికారి PW.1 ను పరిశీలించి, యోని స్వాబ్స్, స్పెర్మ్ మరియు జననేంద్రియ వెంట్రుకలు మొదలైనవాటిని పరీక్ష మరియు నివేదిక కోసం పంపించారు, ఆ తరువాత 'ఇటీవలనే లైంగిక కలయిక జరిగినట్లు సాక్ష్యము ఉన్నట్లుగా' FSL నివేదిక ద్వారా వెల్లడైనది;

xiii) ఆ తరువాత , PW.11, నిందితుడు Nos.1 మరియు 2ని /పరీక్షించి, Exs.A11 మరియు 12-పొటెన్సీ సర్టిఫికెట్లను జారీ చే శారు. వాటిప్రాకారం 'నిందితులిద్దరూ సంభోగం చేయగల లైంగిక సామర్థ్యం లేదని సూచించడానికి ఏమీ లేదు ' అని అభిప్రాయపడింది; మరియు

xiv) దర్యాప్తు పూర్తి చేసి, వైద్య సాక్ష్యము సేకరించిన తరువాత, పోలీసులు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసును ప్రత్యేక సెషన్స్ జడ్జికి S.C.No.3/2013 లో విచారణ నిమిత్తం పంపించారు.

**6.** సెషన్స్ జడ్జి నేరాల అభియోగాలను రూపొందించిన తరువాత విచారణను కొనసాగించారు. విచారణ సమయంలో , PWs.1 నుండి 13 లను సాక్షులుగా విచారించారు మరియు Exs.P1 నుండి P14 వరకు సాక్ష్యాలుగా గుర్తించబడ్డాయి మరియు అలాగే MOs.1 నుండి 4 లు కూడా సాక్ష్యాలుగా గుర్తించారు. నిందితుడి తరపున ఎలాంటి మౌఖిక లేదా వ్రాతపూర్వక సాక్ష్యాలు ప్రవేశపెట్టలేదు.

**7.** PW.1 బాధితురాలు మరియు పాటు ఫిర్యాదుదారు; PW.2 ఆమె తల్లి మరియు PW. 3 ఆమె తండ్రి; PW. 4 ఆమె వదిన, PW. 1 తల్లి యొక్క సోదరి అయిన PW. 5 ఆమెకు అత్త; PW 6 మరియు 7 నేరస్తల పరిశీలన పంచనామాకు సాక్షులు; PW.8 నేర వాహన స్వాధీన పంచనామాకు సాక్షి ;, PW.1 యొక్క జనన ధృవీకరణ పత్రాన్ని జారీ చేసినవారు PW. 9 ప్రధానోపాధ్యాయుడు; PW.10 బాధితురాలిని పరీక్షించిన వైద్య అధికారి; PW.11 నిందితుడు Nos.1 మరియు 2 కు సంబంధించి సామర్థ్య ధృవీకరణ పత్రాలను (Exs.P11 మరియు P12) జారీ చేసిన ప్రొఫెసర్; PW.12 ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కాగా, PW.13 దర్యాప్తు జరిపి చార్జ్ షీట్ దాఖలు చేసిన దర్యాప్తు అధికారి.

**8.** ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత సెషన్స్ జడ్జి, నిందితులిద్దరికీ శిక్షను ఖరారు చేసి, వారికి జీవిత ఖైదు విధించారు. దీనిని సవాలు చేస్తూ, ఇద్దరు నిందితులు ప్రస్తుత అప్పీల్ ను ధాఖలు చేశారు.

**9.** అప్పీలుదారుల-నిందితులు 1 మరియు 2ల తరపు న్యాయవాది శ్రీ ఎ. ప్రభాకర రావు ఈ క్రింది విధంగా వాదనలు వినిపించారు:

i) బాధితురాలి వాదనలో (PW. 1), ముఖ్యంగా, Ex.P1-ఫిర్యాదు మరియు ఆమె వాంగ్మూలానికి పరస్పర వైరుధ్యాలు ఉన్నాయి;

ii) Ex.P1-ఫిర్యాదు దాఖలు చేయడంలో రెండు (02) రోజుల ఆలస్యం ఉంది;

iii) లోదుస్తుల రంగు (MO. 2) ప్రస్తావించబడలేదు;

(iv) బాధితురాలి పుట్టిన తేదీకి సంబంధించి దర్యాప్తు నిర్వహించడంలో దర్యాప్తు అధికారి విఫలమయ్యారు.

v) కేవలం బాధితురాలి వాంగ్మూలాన్ని ఆధారం చేసుకుని, ట్రయల్ కోర్టు నిందితులకు శిక్ష విధించకూడదు.

vi) PW3 తీసుకున్న డబ్బు విషయం లో PW3 మరియు నిందితుల మధ్య వివాదాలు ఉన్నాయని అప్పీలుదారులు లేవనెత్తిన వాదనలను విచారణ కోర్టు పరిగణనలోకి తీసుకోవడంలో విఫలమైంది, ఈ వాస్తవాన్ని PW.3 కూడా తన విచారణ సమయంలో అంగీకరించారు;

vii) PW.3 చెప్పిన దానిలో తీవ్రమైన వైరుధ్యాలు ఉన్నాయి;

viii) వైద్య సాక్ష్యము ప్రకారం, బాధితురాలికి ఎటువంటి గాయం కాలేదు;

ix) వైద్య సాక్ష్యము ప్రాసిక్యూషన్ కేసుకు మద్దతు ఇవ్వటంలేదు;

x) నిందితులిద్దరూ బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డారనే ప్రాసిక్యూషన్ వాదన నమ్మరానిది;

xi) నేరం జరిగిన ప్రదేశం అనగా PW.1 ఇంటి సమీపంలో లేదా పక్కనే అనేక గృహాలు ఉన్నాయి. PW.1 బాధితురాలు చెప్పినదాని ప్రకారం, ఆమెపై దాడి జరిగిన సమయంలో, ఆమె కేకలు వేసి తప్పించుకోవడానికి ప్రయత్నించింది, కాని నిందితుడు ఆమెపై బలవంతంగా అత్యాచారం చేశారు. అయినా కూడా, ప్రాసిక్యూషన్ ఇరుగు పొరుగువారిని విచారించలేదు.

xii) ప్రాసిక్యూషన్ సాక్షులందరూ తమ ప్రయోజనాన్ని ఆశించే సాక్షులు;

xiii) PW 5 కీలకమైన సాక్షి, ప్రాసిక్యూషన్ కేసుకు మద్దతు ఇవ్వలేదు;

xiv) PW.10 యొక్క సాక్ష్యము ప్రకారం, బాధిత బాలికను పరీక్షించిన వైద్యుడు, రెండు వేళ్లు ప్రవేశించినంత మాత్రాన లైంగిక సంభోగం జరిగిందనడానికి కచ్చితమైన ఆధారం లేదని స్పష్టంగా అంగీకరించారు;

xv) Ex.P8–ప్రాథమిక నివేదికలో, జననేంద్రియ వెంట్రుకలు సేకరణ గురించి ప్రస్తావించబడలేదు. బాధితురాలి చివరి ఋతు కాలం 28.02.2013 గా పేర్కొనబడింది, కానీ ఇది 28.11.2013 గా నమోదు చేయబడింది. కన్నెపొర(హైమెన్) లేకపోవడమనేది అనేక కారణాల వల్ల కావచ్చు. కానీ, లైంగిక సంపర్కం కాకుండా ఇతర కారణాల వల్ల హైమెన్ పూర్తిగా లేకపోవడం సాధ్యం కాదు. అందువల్ల, వైద్య సాక్ష్యము ప్రాసిక్యూషన్ కేసుకు మద్దతు ఇవ్వవు.

xvi) పైన పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా, ట్రయల్ కోర్టు నిందుతులను దోషులుగా; మరియు

xvii) నిందితులు తేదీ 28.03.2014 నుండి జైలులో ఉన్నారు.

**10. కాగా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ క్రింది విధంగా వాదించారు:**

i) బాధిత బాలిక (PW.1), వారి తల్లిదండ్రులు–PWs.2 మరియు 3 మరియు వదిన–PW.4 మరియు PWs.6 మరియు 7–నేరం జరిగిన ప్రదేశానికి ప్రత్యక్ష సాక్షులను మరియు PW.8 నేర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నందుకు ప్రత్యక్ష సాక్షులను విచారించింది. PW.7–బాధితురాలి పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాన్ని జారీ చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, PW.10–బాధితురాలిని పరీక్షించిన వైద్యుడు, PW.11–లైంగిక పటుత్వ పరీక్ష(Potency Test) నిర్వహించి Exs P11 మరియు 12 పొటెన్సి సర్టిఫికేట్లు జారీ చేసిన వైద్యుడు, PW.12 & 13– దర్యాప్తు అధికారులు; Ex.P5 స్వాధీన పంచనామా, Ex.P6– బాధితురాలి పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, Ex.P7–బాధితురాలి అడ్మిషన్ వివరణ , Ex.P8–వైద్యుడి ప్రాథమిక నివేదిక(PW.10), Ex.P9– తుది నివేదిక, Ex.P10–FSL రిపోర్ట్ , Ex.P11 & 12 పొటెన్సి సర్టిఫికేట్ లు , Ex.P14–సలహా లేఖ యొక్క కాపీ, మరియు MOs. 1 నుండి 4 లు కూడా గుర్తించబడ్డాయి.

ii) బాధిత బాలిక మొత్తం సంఘటన గురించి ప్రత్యేకంగా వివరించింది;

iii) ఇలాంటి కేసుల్లో, స్వల్ప వైరుధ్యాలను విస్మరించవచ్చు.

iv) బాధితురాలిపై ఇటీవలే లైంగిక సంపర్కానికి సంబంధించిన సాక్ష్యము ఉన్నట్లు PW10, వైద్యుడు ప్రత్యేకంగా అభిప్రాయపడ్డాడు;

v) PW. 9 పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అతను PW.1 యొక్క పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం మరియు ప్రవేశ సారాన్ని జారీ చేశాడు;

vi) బాధితురాలి ఒంటరితనాన్ని, ఆమె తండ్రి (PW3)అలవాట్లను కూడా నిందితులు సద్వినియోగం చేసుకుని బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డారు;

vii) నిందితులు చేసిన నేరాలు చాలా తీవ్రమైనవి; మరియు

viii) మొత్తం సాక్ష్యము పరిగణనలోకి తీసుకున్న తరువాత, ట్రయల్ కోర్టు నిందితులిద్దరినీ దొషులుగా నిర్ధారించింది, అందులో ఎటువంటి లోపం లేదు.

**స్వల్ప వైరుధ్యాలు:**

**11.** బాధితురాలి వాదనలో తీవ్రమైన వైరుధ్యాలు ఉన్నాయని అప్పీలుదారులు/నిందితుడు Nos.1 మరియు 2 తరఫు న్యాయవాది యొక్క వాదన. తేదీ. 17.03.2013 నాటి Ex.P1– ఫిర్యాదులో, బాధితుడు (PW. 1) 15/16.03.2013 న ఉదయం 1 గంటలకు జరిగిన సంఘటన గురించి ప్రత్యేకంగా పేర్కొన్నాడు. మొదటి నిందితుడు ఆమె యొక్క అత్త (PW 5)కు అల్లుడు అని, రెండవ నిందితుడు దూరపు బంధువు అని కూడా బాధితురాలు ప్రత్యేకంగా పేర్కొంది. PW. 3 తాగిన మత్తులో ఉన్నాడని, వారు తాళపుచెవిని కోరారని వారు PW.5 ని నమ్మేలా చేశారు. అందువల్ల, మొదటి నిందితుడు యొక్క అత్తగారు అయిన PW.5, వారి మాటలను నమ్మి, బాధితురాలిని నిందితులతో పాటు మోటారుసైకిల్ పై పంపారు. వారు ఒకరి తర్వాత ఒకరు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. కానీ, బాధితురాలు తన సాక్ష్యములో 15.03.2013 న సుమారు 10.00 P.M సమయంలో, ఆమె మరియు ఆమె తండ్రి రాత్రి భోజనం చేసి ఇంట్లోనే నిద్రపోయారని పేర్కొంది. సుమారు 10.00 P.M సమయంలో, నిందితులు Nos.1 మరియు 2 వారి ఇంటికి వచ్చి వారిని నిద్రను మేల్కొల్పారు. నిందితులు నెం.1 మరియు 2 తమ పొలాల్లో పంట ఎండిపోతోందని మరియు పొలాలకు నీరు పెట్టడానికి వ్యవసాయ బావి దగ్గరకి వెళ్లమని ఆమె తండ్రికి చెప్పారు. అలా వెళ్ళేటప్పుడు, బాధితురాలి తండ్రి ఆమెను PW. 5 ఇంట్లో ఉండమని కోరాడు. ఆమె తండ్రి ఆమెను PW 5 ఇంట్లో వదిలి, నిందితుడు Nos.1 మరియు 2 లతో పాటు పొలాలకు బయలుదేరాడు. సుమారు 1.00 A.M గంటలకు, PW.5 బాధితురాలిని మేల్కొల్పి, ఆమె తండ్రి ఇంట్లో వాంతులు చేసుకుంటున్నారని, ఇంటి తాళాలు తన వద్ద ఉన్నాయని, తనను ఇంటికి తీసికెళ్లమని అభ్యర్థించింది. అయితే, నిందితుడు Nos.1 మరియు 2 తో కలిసి మోటారుసైకిల్ పై తన ఇంటికి వెళ్లానని ఆమె పేర్కొంది. ఆమె తండ్రి అక్కడ లేడు. నిందితుడు నెం.2 తలుపులు తెరవడంతో, ఆమె ఇంట్లోకి ప్రవేశించింది. ఆ తరువాత, వారు తలుపులు మూసివేసి, భయానక పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమెను బెదిరించారు. నిందితుడు నం.1 ఆమెను గదిలోకి లాక్కెళ్లి బలవంతంగా అత్యాచారం చేశాడు. నిందితుడు నెం.2 మరో గదిలో ఉన్నాడు. నిందితుడు నం.1 అత్యాచారానికి పాల్పడిన తరువాత, నిందితుడు నంబర్ 2 కూడా ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ విధంగా, నిందితులు ఇద్దరూ (నిందితులు Nos.1 మరియు 2) బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డారు (PW1).

i) బాధితురాలి తల్లి, ఇతర కుటుంబ సభ్యులు తీర్థయాత్ర కోసం వేములవాడకు వెళ్లారని చెప్పడంలో వివాదం లేదు. అయితే, క్రాస్ ఎగ్జామినేషన్ సమయంలో, PW.1 భయంతో తాను ఈ

సంఘటనను ఎవరికీ తెలియజేయలేదని అంగీకరించింది. కానీ ఆమె ఆ సంఘటనతో బాధపడింది. ఆమె పరీక్షకు హాజరు కావడానికి పాఠశాలకు వెళ్లింది, కానీ పరీక్ష రాస్తున్న సమయంలో , ఈ సంఘటన కారణంగా ఆమె ఏడుస్తూ ఉంది, అప్పుడు ఉపాధ్యాయుడు ఆమెను అడుగగా, ఇంటికి వెళ్లడానికి భయపడుతున్నానని ఆమె అతనికి తెలియజేసింది, కానీ అతను తన అత్త రజిత ఇంటికి వెళ్ళమని సలహా ఇచ్చాడు. అయితే, పోలీసులు రజిత వివరణ నమోదు చేయకపోవడమే కాక , విచారణ సమయంలో కూడా ఆమెను విచారించలేదు.

ii) అందువల్ల, నిందితులు బాధితురాలి తండ్రి అయిన P.W. 3 ని పొలాలకు తీసుకెళ్లడం మరియు వాంతులు మొదలైన అంశాలకి సంబంధించి వైరుధ్యాలు ఉన్నాయి. ఈ న్యాయస్థానం ప్రకారం, పేర్కొన్న వైరుధ్యాలు స్వభావంలో స్వల్పమైనవి. అయితే, PW.1/బాధితురాలు తనపై అత్యాచారానికి పాల్పడిన నిందితులతో పాటు ఇతర వాస్తవాల గురించి ప్రత్యేకంగా వివరించింది. అందువల్ల, అప్పీలుదారులు ఇలాంటి విషయలలో చెప్పిన చిన్న వైరుధ్యాలను సద్వినియోగం చేసుకోలేరు.

**గాయం లేకపోవడం గురించి:**

**12.** బలమైన సాక్ష్యాధారాలను సమర్పించడం ద్వారా నేరాన్ని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని అప్పీలుదారుల తరపు న్యాయవాది యొక్క ఖచ్చితమైన వాదన. PW.10 వాంగ్మూలమును సూచిస్తూ, బాధితురాలికి చికిత్స చేసిన వైద్యుడు Exs.P8 నుండి P10 ల ద్వారా బాహ్య గాయాలు లేవని సమర్పించాడు. అందువల్ల, బాధితురాలిపై లైంగిక దాడి జరగలేదు. పైన చర్చించినట్లుగా, పూర్తి సంఘటన గురించి బాధితురాలు ప్రత్యేకంగా వివరించింది . PW.10 ఇటీవలి జరిగిన లైంగిక దాడికి సాక్ష్యము ఉందని వెల్లడించారు.

i) క్రాస్ ఎగ్జామినేషన్ సమయంలో, PW. 1 తన చేతులకు గాజులు గుచ్చుకోవడం వల్ల తప్ప, ఆమెకు ఎటువంటి రక్త గాయాలు కాలేదని అంగీకరించింది.

**ii) జోసెఫ్ *వర్సెస్* కేరళ రాష్ట్రం((2000) 5 SCC 197) కేసులో, అత్యున్నత న్యాయస్థానం ఈ క్రింది విధంగా తీర్పు వెలువరించినది:**

15. "...బాధితురాలు క్రూరమైన అత్యాచారానికి, బలవంతంగా లైంగిక సంపర్కానికి గురైందని ప్రాసిక్యూషన్ ఆరోపణను పరిగణనలోకి తీసుకుంటే,

అత్యాచారం ఆరోపణను నిరూపించడానికి శరీరంపై గాయాలు ఎల్లప్పుడూ తప్పనిసరి లేదా అనివార్యం కాదు ".

**iii) బల్వంత్ సింగ్** వర్సెస్ **పంజాబ్ రాష్ట్రం ( AIR 1987 SC 1080) కేసులో, అత్యున్నత న్యాయస్థానం ఈ క్రింది విధంగాతీర్పు వెలువరించినది:**

15. "...గాయం ఏమీ జరగలేదు కాబట్టి, ఆరోపించినట్లుగా అలాంటి సంఘటన జరగలేదని భావించాలి. మా దృష్టిలో ఈ వాదనలో వాస్తవం లేదు. ప్రతిఘటన ఇచ్చినప్పుడల్లా బాధితుడి శరీరంపై ఏదో ఒక గాయం ఉంటుందని చెప్పలేము..."

"(నొక్కి చెప్పబడింది).

**iv) స్టేట్ ఆఫ్ ఒరిస్సా** వర్సెస్ **తకరా బెస్రా ((2002) 9 SCC 86) కేసులో అత్యున్నత న్యాయస్థానం ఈ క్రింది విధంగా తీర్పు ఇచ్చిందని గమనించడం సముచితమైనది:**

"అత్యాచారం అనేది కేవలం శారీరక దాడి మాత్రమే కాదని , అది తరచుగా బాధితురాలి మొత్తం వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తుందని ఈ కోర్టు అభిప్రాయపడింది. అత్యాచారం చేసిన వ్యక్తి వలన నిస్సహాయ మహిళ యొక్క ఆత్మ దిగజారబడుతుంది, అందువల్ల, మొత్తం కేసు నేపథ్యంలో ప్రాసిక్యూటర్ యొక్క సాక్ష్యాన్ని తప్పక ప్రశంసించాలి.

**v) బోధిసత్వ గౌతమ్** వర్సెస్ **సుభ్రా చక్రబొర్తీ ((1996) 1 SCC 490)కేసు లో,** అత్యాచారం అనేది మహిళలపైనే కాకుండా సమాజానికి వ్యతిరేకంగా జరిగే నేరం అని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పేరా No.10 లో ఇలా పేర్కొనబడింది:

"10. అత్యాచారం అనేది ఒక మహిళకు (బాధితురాలు) వ్యతిరేకంగా చేసే నేరం మాత్రమే కాదు, ఇది మొత్తం సమాజానికి వ్యతిరేకంగా చేసే నేరం. ఇది ఒక మహిళ యొక్క మొత్తం మనస్తత్వాన్ని నాశనం చేస్తుంది మరియు ఆమెను లోతైన భావోద్వేగ సంక్షోభంలోకి నెట్టివేస్తుంది. అత్యాచారం గురించి తెలుసుకున్నప్పుడు , ఆమెను ఎగతాళిగా, అవమానంగా చూసే సమాజంలో ఆమె తనను తాను పూర్తి సంకల్ప బలముతో మాత్రమే పునరుద్ధరించుకోగలదు. అందువల్ల, అత్యాచారం అనేది అత్యంత ద్వేషపూరిత నేరం. ఇది ప్రాథమికంగా, మానవ హక్కులకు వ్యతిరేకంగా జరిగే నేరం

మరియు అత్యంత గౌరవనీయమైన ప్రాథమిక హక్కులలో ఆర్టికల్ 21 లోని బాధితుల జీవించే హక్కు ను కూడా ఉల్లంఘిస్తుంది. చాలా మంది స్త్రీవాదులు మరియు మానసిక వైద్యులకు, మహిళలను అవమానపరిచే మరియు కించపరిచే లక్ష్యంతో చేసే దుర్మార్గపు చర్య కంటే అత్యాచారం తక్కువ లైంగిక నేరం. దురదృష్టవశాత్తూ, అత్యాచార చట్టాలు ఈ విషయం యొక్క సామాజిక కోణాన్ని పట్టించుకోవు మరియు అనేక విషయాలలో అసమర్థంగా ఉన్నాయి."

vi) పైన పేర్కొన్న తీర్పు నుండి సుమారు ఒక నెల తరువాత **బోధిసత్వ గౌతమ్ (పైన పేర్కొన్న), పంజాబ్ రాష్ట్రం** వర్సెస్ **గుర్మిత్ సింగ్ ((1996) 2 SCC 384) కేసులో అత్యున్నత న్యాయస్థానం ఈ క్రింది విధంగా అభిప్రాయపడింది:**

"అత్యాచారం చేసిన వ్యక్తి, బాధితురాలి గోప్యతను మరియు వ్యక్తిగత సమగ్రతను ఉల్లంఘించడమే కాకుండా, ఈ ప్రక్రియలో అనివార్యంగా తీవ్రమైన మానసిక మరియు శారీరక హాని కలిగిస్తాడని మనం గుర్తుంచుకోవాలి. అత్యాచారం అనేది కేవలము శారీరక దాడి మాత్రమే కాదు – ఇది తరచుగా బాధితురాలి మొత్తం వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తుంది. ఒక హంతకుడు తన బాధితురాలి యొక్క భౌతిక శరీరాన్ని నాశనం చేస్తాడు, అత్యాచారం చేసేవాడు నిస్సహాయ మహిళ అంతరాత్మను అవమానపరుస్తాడు."

**vii) సామ తిరుపతయ్య వర్సెస్ స్టేట్ ఆఫ్ తెలంగాణ రాష్ట్రం** (MANU/TL/0331/2020 ) **కేసులో** ఈ హైకోర్టు డివిజన్ బెంచ్ చిన్న వయస్సులోనే పిల్లలపై దాడి వల్ల కలిగే మానసిక ప్రభావం వైపు దృష్టిని ప్రసరిస్తూ, మరియు ఈ క్రింది విధంగా పేర్కొంది:

"12. లైంగిక వేధింపుల కారణంగా కలిగే గాయం ప్రభావం గురించి పిల్లల మనస్తత్వవేత్తలు మరియు నిపుణులు ప్రచురించిన పరిశోధనా పత్రాలు / కథనాలను ఉటంకించడం ఉపయోగకరంగా ఉంటుంది".

"లైంగిక వేధింపుల వల్ల కలిగే గాయం ఒక సిండ్రోమ్, ఇది బాధితుడు మరియు వారి కుటుంబాన్ని మాత్రమే కాదు, మొత్తం సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. లైంగిక వేధింపులు, వేధింపులు మరియు అత్యాచారం ఇలాంటి సిగ్గుతో నిండిన సంఘటనలు కాబట్టి, మన

సంస్కృతి వాటి గురించిన సమాచారాన్ని అణచివేస్తుంది." (ట్రామాః బాల్యం లో లైంగిక వేధింపు సుసాన్ బబ్బెల్ MFT, PhD., సోమాటిక్ సైకాలజీ). 2013 మార్చి 13న sychologytoday.com లో పోస్ట్ చేయబడింది మరియు 2020 సంవత్సరంలో వెబ్సైట్లో నవీకరించబడింది.

**పరిణామాలు:**

"బాల్యంలో లేదా యుక్తవయసులో లైంగిక దౌర్జన్యము బాధితురాలిని మాత్రమే కాకుండా, బాధితురాలి కుటుంబం మరియు స్నేహితులను అలాగే మొత్తం సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. ఈ విషయంలో, లైంగిక దాడి అనేది ప్రతి ఒక్కరికీ ఆందోళన కలిగించే ప్రజారోగ్య సమస్య. లైంగిక వేధింపులకు జీవితకాలం మరియు తరాల పాటు కొనసాగగల అనేక సంభావ్య పరిణామాలు ఉన్నాయి , ఇవి ఆరోగ్యం , విద్య, ఉపాధి, నేరాలు మరియు వ్యక్తులు , కుటుంబాలు, సంఘాలు మరియు సమాజాల ఆర్థిక శ్రేయస్సుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను చూపుతాయి.

(INSPQ: Institute National de Sante Publique du Quebec దాడులను అర్థం చేసుకోవడం (ఫ్రెంచ్ః నేషనల్ పబ్లిక్ హెల్త్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యూబెక్ ; కెనడా) .... mobile.inspq.ac.ca of INSPQ in 2020 వెబ్సైట్లో అందుబాటులో ఉంది.)"

అందువల్ల,ఈ కేసులో బాధితురాలిపై లైంగిక దాడి జరగలేదని, ప్రాసిక్యూషన్ వారు ఖచ్చితమైన సాక్ష్యము అందించడం ద్వారా నేరాన్ని నిరూపించడంలో విఫలమయ్యారని, అప్పీలుదారుల తరపు న్యాయవాది చేసిన వాదన ఆమోదయోగ్యం కాదు.

**పోలీసులకు ఫిర్యాదు చేయడంలోఆలస్యం:**

**13.** పోలీసులకు నివేదిక ఇవ్వడంలో రెండు (02) రోజులు ఆలస్యం జరిగింది. PW. 1 ప్రకారం, ఈ సంఘటన తేదీ 15/16.03.2013న ఉదయం 1 గంటలకు జరిగింది, అయితే ఆమె తేదీ 17.03.2013న రాత్రి 9 గంటలకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె తల్లి మరియు ఇతర

కుటుంబ సభ్యులు తీర్థయాత్ర కోసం వేములవాడకు వెళ్లారని ఆమె వాదన. ఆమె తండ్రికి ఆరోగ్యం బాగోలేదు. అందువల్ల, ఆమె వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయలేకపోయింది మరియు వెంటనే తన తండ్రికి తెలియజేయలేకపోయింది. అయితే, ఆమె తల్లి, సోదరుడు మరియు వదిన వేములవాడ నుండి తిరిగి వచ్చిన తరువాత , జరిగిన ఈ సంఘటనను ఆమె తన తల్లికి తెలియజేసింది. ఆమె ఈ సంఘటనను తన ఉపాధ్యాయుడికి కూడా తెలియజేసింది, ఆయన తన అత్త ఇంటికి వెళ్లమని సలహా ఇచ్చారు. అయితే, బాధితురాలి ఉపాధ్యాయుడు నారాయణ రెడ్డి, ఆమె అత్త రజిత యొక్క వివరణను పోలీసులు పరిశీలించి నమోదు చేయలేదు. వారిని విచారించకపోవడం ప్రాసిక్యూషన్ కేసుకు ఏ విధంగానూ విఘాతం కాదు. PW.1–బాధితురాలు పోలీసులకు నివేదిక ఇవ్వడంలో జరిగిన జాప్యం గురించి వివరించింది. ఇలాంటి విషయంలో, ముఖ్యంగా, బాధితురాలు మైనర్ బాలిక అయినప్పుడు, నేరం అత్యంత తీవ్రమైన స్వభావం కలిగి ఉన్నప్పుడు, రెండు (02) రోజుల ఆలస్యం అనేది ప్రాసిక్యూషన్ కేసుకు విఘాతం కాదు.

**i) భార్వాడా భోగిన్భాయ్ హిర్జిభాయ్** *వర్సెస్ స్టేట్ ఆఫ్* **గుజరాత్** ((1983) 3 SCC 217 21) **కేసులో,** భారతదేశ సమాజ పరిస్థితులలో లైంగిక నేరాలను ఫిర్యాదు చేయక పోవడానికి గల కారణాలను అత్యున్నత న్యాయస్థానం ఈ క్రింది విధంగా వర్గీకరించింది:

(1) సంప్రదాయం ప్రకారం లొంగని భారత సమాజంలో ఒక అమ్మాయి లేదా స్త్రీ తన పవిత్రతను ప్రతిబింబించే ఏదైనా సంఘటన ఎప్పుడైనా జరిగిందని అంగీకరించడానికి కూడా చాలా విముఖత చూపుతుంది;

(2) సమాజంచే బహిష్కరించబడటం లేదా తన సొంత కుటుంబ సభ్యులు , బంధువులు, స్నేహితులు మరియు పొరుగువారితో సహా సమాజం ద్వారా తనకు తక్కువగా భావించే ప్రమాదం గురించి ఆమెకు అవగాహన ఉంటుంది.,

(3) ఆమె మొత్తం ప్రపంచాన్ని ధైర్యంగా ఎదుర్కోవలసి ఉంటుంది;

(4) ఆమె తన సొంత భర్త మరియు దగ్గరి బంధువుల ప్రేమ మరియు గౌరవాన్ని కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది మరియు ఆమెకు తన అత్తారింట్లో కూడా ఆనందం దెబ్బతినే ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది;

(5) ఆమె అవివాహిత అయితే, గౌరవప్రదమైన లేదా ఆమోదయోగ్యమైన కుటుంబం నుండి తగిన జంటతో వివాహం జరగడం కష్టమని ఆమె భావిస్తుంది.

(6) ఇది దాదాపు అనివార్యంగా మరియు ఇది తనకు నిత్యము మానసికమైన సంఘర్షణకు దారి తీస్తుంది;

(7) ఇతరులు నిందిస్తారనే భయం ఆమెను ఎప్పుడూ వెంటాడుతుంది,

(8) సంప్రదాయం బంధిత సమాజంలో ఉన్న పెంపకం కారణంగా మరియు బహిరంగంగా శృంగారం నిషేధించబడింది; ఆ సంఘటనను ఇతరులకు చెప్పడంలో ఆమె చాలా సిగ్గుపడుతుంది మరియు ఇబ్బందిపడుతుంది,

(9) కుటుంబ పేరు , కుటుంబ పరువును వివాదంలోకి తీసుకురాకుండా ఈ ఘటనకు ప్రచారము ఇవ్వకుండా ఉండాలనేది సహజ ధోరణి,

(10) పెళ్లికాని అమ్మాయి తల్లిదండ్రులు , భర్త మరియు వివాహిత మహిళ భర్త కుటుంబ సభ్యులు కూడా , కుటుంబ పేరు మరియు కుటుంబ గౌరవంపై సామాజిక కళంకం ఏర్పడుతుందనే భయంతో తరచుగా ప్రచారం నుండి తప్పించుకోవాలనుకుంటారు;

(11) నిర్దోషిత్వంతో సంబంధం లేకుండా బాధితురాలిని విచ్చలవిడిగా లేదా ఏదో రకంగా ఈ ఘటనకు బాధ్యులుగా పరిగణిస్తారనే భయం,

(12) దర్యాప్తు సంస్థ యొక్క విచారణను ఎదుర్కోవటానికి, కోర్టును ఎదుర్కోవటానికి, నేరస్థుడి తరపు న్యాయవాది క్రాస్ ఎగ్జామినేషన్ను ఎదుర్కోవటానికి అయిష్టత, అవిశ్వాసానికి గురయ్యే ప్రమాదం వంటివి ప్రతిబంధకంగా పనిచేస్తాయి.”

ii) పైన చర్చించినట్లుగా, ప్రస్తుత కేసులో, బాధితురాలి తల్లి, సోదరుడు మరియు వదిన వేములవాడకు తీర్థయాత్రకు వెళ్లారు, ఆమె తండ్రి మాత్రమే అక్కడ ఉన్నారు. ఆమె తల్లి , సోదరుడు మరియు వదిన తీర్థయాత్ర నుండి తిరిగి వచ్చిన తరువాత , బాధితురాలు/PW.1 తేదీ 17.03.2013న సమయము 21:00 గంటలకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. అందువల్ల , పోలీసులకు నివేదిక సమర్పించడంలో జాప్యం జరుగుతోందని మరియు ప్రాసిక్యూషన్ కేసుకు ఇది విఘాతం కాదని అప్పీలుదారుల తరపు న్యాయవాది చేసిన వాదనను అంగీకరించలేము.

## నిందితులిద్దరూ బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడటం అసాధ్యం

**14.** బాధితురాలి ఇంటికి సమీపంలో ఇళ్లు ఉన్నందున నిందితులిద్దరూ బాధితురాలి పై అత్యాచారానికి పాల్పడ్డారని ప్రాసిక్యూషన్ వారు చేసిన వాదన చాలా అసంభవం అని అప్పీలుదారుల తరపు న్యాయవాది వాదన , ఎందుకంటే PW. 1 ప్రకారం, ఆ సమయంలో ఆమె కేకలు వేసింది , అయినప్పటికీ, ప్రాసిక్యూషన్ వారు PW. 1 యొక్క పొరుగువారిని విచారించలేదు.

i) Ex.P1-రిపోర్టులో అలాగే PW.1 వాంగ్మూలములో , బాధితురాలు ప్రత్యేకంగా నిందితులు ఒకరి తరువాత ఒకరుగా తనపై అత్యాచారానికి పాల్పడినట్లు పేర్కొంది. ఆమె ప్రకారం, మొదటి నిందితుడు మొదట ఆమెను గదిలోకి లాగి అత్యాచారానికి పాల్పడ్డాడు, ఆ తరువాత రెండవ నిందితుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మొదటి నిందితుడు ఆమె (బాధితురాలు) పిన్ని అయిన PW.5కి అల్లుడు కాగా , నిందితుడు నెం.2 ఆమె కు బంధువు . అందువల్ల, PW 5, PW 1/బాధితురాలిని నిందితుల యొక్క మోటారుసైకిల్ పై వారితో పాటు ఆమె ఇంటికి పంపిందని, సెక్షన్161 Cr.P.C కింద పోలీసుల ముందు వివరణ (Ex.P2) ఇచ్చింది. కానీ, PW.5 ప్రాసిక్యూషన్ కు సహకరించలేదు. PW.5 బాధితురాలికి ప్రతికూలంగా మారినంతమాత్రాన ప్రాసిక్యూషన్ కేసుకు అడ్డంకి కాదు. బాధితురాలి పేర్కొన్న నిర్దిష్ట సాక్ష్యము దృష్ట్యా, నిందితులిద్దరూ బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డారనే ప్రాసిక్యూషన్ వాదన అత్యంత అసంభవమైనదని అప్పీలుదారుల తరపు న్యాయవాది వాదనను అంగీకరించలేము.

## బాధితురాలి యొక్క వయస్సు నిర్ధారణ:

**15.** అప్పీలుదారుల తరపు న్యాయవాది ప్రకారం, బాధిత బాలిక వయస్సును నిర్ణయించడానికి దర్యాప్తు అధికారి సరిగ్గా దర్యాప్తు నిర్వహించలేదు. ప్రాసిక్యూషన్ సంబంధిత సాక్షిని విచారించలేదు మరియు బాధిత బాలిక వయస్సుకు రుజువుగా ఎటువంటి బలమైన సాక్ష్యమును సమర్పించలేదు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా, ట్రయల్ కోర్టు అప్పీలుదారులను లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టము, 2012 (సంక్షిప్తంగా POCSO Act) లోని సెక్షన్-5 (g) తో పాటు 6 కింద శిక్షార్హమైన నేరానికి దోషులుగా నిర్ధారించింది. బాధిత బాలిక 10వ తరగతి వరకు ఇక్కడ చదువుకుంద ని PW. 9 హెడ్ మాస్టర్, ZPHS, నా గారం, యొక్క వివరణను పోలీసులు నమోదు చేశారు. పోలీసులు తన వద్దకు వచ్చారని, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాన్ని జారీ చేయమని అభ్యర్థించారని ఆయన చెప్పారు. అతను Ex.P6-పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం మరియు

PW.1 యొక్క Ex.P7 ప్రవేశ సారాన్ని అందించినారు . అతను అడ్మిషన్ రిజిస్టర్ ఆధారంగా Exs.P6 మరియు P7 ను జారీ చేశారు.

i) అయితే, తన క్రాస్ ఎగ్జామినేషన్ గురించి ప్రస్తావిస్తూ, బాధితురాలిని 6వ తరగతిలో తమ పాఠశాలలో చేర్చుకున్నారని, ఆ సమయంలో తాను ప్రధానోపాధ్యాయుడిని కాదని ఒప్పుకున్నారు, PW.1 యొక్క తల్లిదండ్రులు ఆమె ప్రవేశ సమయంలో పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాన్ని సమర్పించారా అనే విషయాన్ని ధృవీకరించలేనని, Exs.P6 మరియు P7 లను రికార్డును ధృవీకరించకుండా PW. 9 జారీ చేశారని అప్పీలుదారుల తరపు న్యాయవాది వాదించారు . కానీ, PW. 9 తేదీ.23.06.2010న జారీ చేసిన Ex.P6-పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాన్ని పరిశీలిస్తే, బాధిత బాలిక పుట్టిన తేదీ '11.03.1997' గా పేర్కొనబడింది. ఆమె ప్రవేశ సంఖ్య '3889' గా పేర్కొనబడింది. Ex.P7 – రిజిస్టర్ ఆఫ్ అడ్మిషన్ యొక్క సారాంశంలో, బాధిత బాలిక పేరు సీరియల్ నెం.28 వద్ద మరియు అడ్మిషన్ నెంబరు '3889'గా పేర్కొనబడింది. అయితే, అప్పీలుదారుల తరపు న్యాయవాది ప్రకారం, Ex.P7 లో Sl.No.27 లో, 'బండారి అనూషా' పేరు ప్రస్తావించబడింది, ఇది బాధిత బాలిక పేరు పైన ఉంది మరియు ఆమె పుట్టిన తేదీ '26.07.1995' గా పేర్కొనబడింది. బాధితురాలి పేరు 'ఎలుకాటి అనూషా.'బండారి అనూషా ' మరియు 'ఎలుకటి అనూషా' రెండింటి పుట్టిన తేదీకి సంబంధించి కొంత గందరగోళం ఉంది. ఆ అడ్మిషన్ రిజిస్టర్లో, బాధితురాలు వెళ్ళిపోయిన తేదీ 23.03.2013 గా పేర్కొనబడింది. దానిలో దిద్దుబాట్లు ఉన్నాయి. అందువల్ల, దాని మీదే ఆధారపడలేము.

ii) పైన చర్చించినట్లుగా, PW.9 ప్రత్యేకంగా Exs.P6 పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం మరియు P7-ప్రవేశ రిజిస్టర్ సారం జారీ గురించి వివరించారు. అతను అడ్మిషన్ రిజిస్టర్ ఆధారంగా Exs.P6 మరియు P7 జారీ చేశాడు. అప్పుడు కూడా, అతని నుండి వ్యతిరేకత ఏమీ బయటపడలేదు. బాధితురాలి పేరులో ఎలాంటి గందరగోళం లేదు. 'ఎలుకాటి అనూష ', 'బండారి అనూష ' అని , బాధితురాలి ఇంటిపేరు మరియు అనూష ఇంటిపేర్లు భిన్నంగా ఉన్నాయి. తండ్రి పేరు కూడా భిన్నంగా ఉంటుంది, అంటే PW. 1 తండ్రి పేరు 'లచ్చయ్య', బండారి అనూషా తండ్రి పేరు 'బి. సదయ్య'. వాస్తవానికి, అప్పీలుదారులు గందరగోళాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు మరియు దానిని సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రవేశ సంఖ్య, క్రమ సంఖ్య, పేరు మరియు ఇంటిపేరు మొదలైనవి ప్రత్యేకంగా Ex.P6 మరియు Ex.P7 లో పేర్కొనబడ్డాయి.

iii) స్టేట్ ఆఫ్ **మధ్యప్రదేశ్** వర్సెస్ **ప్రీతమ్** **((2018) 17 SCC 658)** కేసులో, అత్యున్నత న్యాయస్థానం ఇదే విధమైన సమస్యను పరిశీలించి, ఈ క్రింది విధంగా భావించారు:

"11.... ప్రతి కేసులో ఒక విద్యార్థిని పాఠశాలలో చేర్చుకున్న వ్యక్తిని ప్రాసిక్యూషన్ విచారించాలని ఆశించలేము. పాఠశాల రిజిస్టర్లు అనేది అధికారిక హోదాలో నిర్వహించబడుతున్న ప్రామాణికమైన పత్రాలు, లేకపోతే విశేషమైన విశ్వసనీయత కలిగి ఉండటానికి నిదర్శనం. మా దృష్టిలో, ప్రధానోపాధ్యాయుడు, భౌలాల్ (PW 8) సాక్ష్యము మరియు ఆయన సమర్పించిన పాఠశాల ధృవీకరణ పత్రాన్ని పరిగణనలోకి తీసుకుంటే, Ex.P/13-A, బాధితురాలి వయస్సు సంఘటన సమయంలో 12 సంవత్సరాలుగా ఉంది.

iv) పైన చర్చించినట్లుగా, బాధితురాలి వయస్సును నిర్ణయించడానికి, ప్రాసిక్యూషన్ వారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని PW.9 గా విచారించింది మరియు Exs.P6 మరియు P7 ను కూడా దాఖలు చేసింది. అందువల్ల, బాధితురాలి వయస్సును నిర్ణయించడానికి దర్యాప్తు అధికారి సరైన దర్యాప్తు జరపలేదని, బలమైన సాక్ష్యము సమర్పించడం ద్వారా బాధితురాలి వయస్సును నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని, అప్పీలుదారుల తరపు న్యాయవాది చేసిన వాదనను అంగీకరించలేము.

**కేవలం బాధితురాలి వాంగ్మూలం ఆధారంగానే శిక్ష పడవచ్చు**

**16.** పిటిషనర్ల వాదనకు సంబంధించి , PW.1 బాధిత బాలిక యొక్క సాక్ష్యం మినహా , పిటిషనర్లను దోషిగా నిర్ధారించడానికి నమ్మకాన్ని కల్గించే ఇతర ఆధారాలు ఏవీ లేవని , కేవలం బాధితురాలి సాక్ష్యం ఆధారంగా మాత్రమే శిక్ష విధించలేము.

**i) గణేశన్ వర్సెస్ స్టేట్ (2020) 10 SCC 573), విజయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎంపి** ((2010) 8 SCC 191)**, స్టేట్ ఆఫ్ యు. పి. వర్సెస్.పప్పు** ((2005) 3 SCC 594 **), పంజాబ్ రాష్ట్రం వర్సెస్ గుర్మిత్ సింగ్** ((1996) 2 SCC 384 **), స్టేట్ ఆఫ్ హెచ్. పి. వి.రఘుబీర్ సింగ్** ((1993) 2 SCC 622 **13), వాహిద్ ఖాన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎంపి** ((2010) 2 SCC 9) **, క్రిషన్ కుమార్ మాలిక్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హర్యానా** ((2011) 7 SCC 130**) మరియు రాయ్ సందీప్ వర్సెస్ స్టేట్** (ఎన్సిటి ఆఫ్ ఢిల్లీ) ((2012) 8 SCC 21), ప్రాసిక్యూట్రిక్స్(PW.1) యొక్క ఏకైక సాక్ష్యము మీద నేరారోపణ ఉండవచ్చని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంగా పేర్కొంది, మరియు

ఒకవేళ, న్యాయస్థానం ప్రాసిక్యూట్రిక్స్ యొక్క వాదనతో సంతృప్తి చెందకపోతే, అది ఇతర ప్రత్యక్ష లేదా సందర్భోచిత సాక్ష్యాలను కోరవచ్చు, దీని ద్వారా ఆమె సాక్ష్యానికి హామీ పొందవచ్చు. లైంగిక దాడికి గురైన బాధితురాలి సాక్ష్యం దోషిగా నిర్ధారించడానికి సరిపోతుంది మరియు ధృవీకరణ కోరడానికి బలమైన కారణాలు ఉంటే తప్ప , దీనికి ఎటువంటి ధృవీకరణ అవసరం లేదు. ఒక నియమం ప్రకారం , అటువంటి సందర్భాల్లో , ఆమె ప్రకటనపై ఆధారపడే ముందు దాని ధృవీకరణను కోరడం గాయాన్ని అవమానించినట్లు అవుతుంది. బాధితురాలి యొక్క సాక్ష్యము నమ్మకాన్ని కల్గిస్తే , ముఖ్యమైన వివరాలలో ఆమె వివరణను ధృవీకరించడాన్ని కోరకుండా దానిపై ఆధారపడాలి. బాధితురాలి యొక్క సాక్ష్యము నమ్మకాన్ని కలిగిస్తే ఇతర సాక్ష్యాల కోసం వెతకడానికి చట్టపరమైన అవసరం లేకుండా శిక్షను నమోదు చేయవచ్చు. ప్రాసిక్యూట్రిక్స్ యొక్క వివరణ, విశ్వసనీయతకు అర్హమైనది మరియు నమ్మదగినదిగా తేలితే, ఎటువంటి ధృవీకరణ అవసరం లేదు. నిందితురాలి యొక్క ఏకైక సాక్ష్యం ఆధారంగా కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించవచ్చు.

ii) పైన చర్చించినట్లుగా, ప్రస్తుత కేసులో, PW.1– బాధితురాలి యొక్క సాక్ష్యానికి, Exs.P8 మరియు P9–ప్రాథమిక మరియు తుది నివేదికలు మరియు Ex.P10–ను జారీ చేసిన PW.10–వైద్యుడు వాంగ్మూలం ద్వారా మద్దతు ఇస్తుంది. అందువల్ల, PW.1– బాధితురాలి సాక్ష్యము ఆధారంగా మాత్రమే, నేరారోపణను నమోదు చేయలేమని అప్పీలుదారుల తరపు న్యాయవాది వాదన ఆమోదయోగ్యం కాదు.

## వైద్యపరమైన సాక్ష్యము:

**17.** పైన చర్చించినట్లుగా, PW. 1–బాధిత బాలిక సంఘటన గురించి మరియు నిందితులు ఇద్దరూ ఒకరి తరువాత ఒకరు అత్యాచారానికి పాల్పడ్డారని ప్రత్యేకంగా పేర్కొంది. బాధితురాలిని పరీక్షించి, క్లినికల్ పరీక్ష మరియు FSL నివేదిక ఆధారంగా తుది అభిప్రాయం ఇచ్చిన వైద్యుడు PW.10 సాక్ష్యం దీనికి మద్దతు ఇస్తుంది, దాని ప్రకారం, బాధితురాలిపై ఇటీవల లైంగిక సంపర్కానికి గురైనట్లు సాక్ష్యం ఉంది. దీనికి Ex.P8–ప్రాథమిక నివేదిక మరియు Ex.P9–తుది నివేదిక మద్దతు ఇస్తుంది. PW.10/ డాక్టర్ యొక్క FSL నివేదిక ప్రకారం, గాజు స్లైడ్లపై ఉన్న లేపనం మానవ వీర్యం మరియు స్పెర్మటోజోవాను కలిగి ఉందని పేర్కొన్నారు. పంపిన జననేంద్రియ వెంట్రుకలు మానవ వెంట్రుకలుగా గుర్తించబడింది. Ex.P10 అనేది అతనికి అందించిన FSL నివేదిక. అయితే, క్రాస్ ఎగ్జామినేషన్ సమయంలో, Ex.P8 లో, జననేంద్రియ వెంట్రుకలు

సేకరించడం గురించి ప్రస్తావించలేదని ఆయన అంగీకరించారు. బాధితురాలి చివరి ఋతు కాలం 28.02.2013 గా పేర్కొనబడింది, కానీ ఇది 28.11.2013 గా నమోదు చేయబడింది. తుది నివేదికలో, చివరి ఋతు కాలం 28.11.2013 గా ఉంది. రెండు వేళ్లు చొరబడినంత మాత్రాన లైంగిక సంపర్కం జరిగినట్లుగా సూచించే ఖచ్చితమైన నియమం లేదు. హైమెన్ లేకపోవడానికి అనేది అనేక కారణాలు ఉండవచ్చు. కానీ, లైంగిక సంపర్కం కాకుండా ఇతర కారణాల వల్ల హైమెన్ పూర్తిగా లేకపోవడం సాధ్యం కాదు. ఆ విధంగా, PW.10 బాధితురాలిపై ఇటీవల జరిగిన లైంగిక సంపర్కం గురించి ప్రత్యేకంగా బహిర్గతం చేశారు. Exs.P11 మరియు 12 అనేవి నిందితులు 1 మరియు 2ల యొక్క లైంగిక సామర్ధ్య ధృవీకరణ పత్రాలను, PW.11/ వైద్యుడు జారీ చేసినారు.

**i) స్టేట్ ఆఫ్ గుజరాత్ వర్సెస్ రమేశ్చంద్ర రామభాయ్ పంచల్ (2020 SCC OnLine Guj. 114) గుజరాత్ హైకోర్టు డివిజన్ బెంచ్ ఈ క్రింది విధంగా తీర్పు వెలువరించినది:**

“**26.** PV (పర్ వెజైనల్) అని కూడా పిలువబడే రెండు వేలి పరీక్ష యోని కండరాల విచ్ఛిన్నతను గుర్తించడానికి మరియు హైమెన్ విచ్ఛిన్నమైందో లేదో తెలుసుకోవడానికి స్త్రీ యోని యొక్క చొరబాటు శారీరక పరీక్షను సూచిస్తుంది. ఇందులో, వైద్యుడు స్త్రీ యోని లోపల రెండు వేళ్ళను ఉంచాడు మరియు వేళ్ళు ఆమెలోకి చొచ్చుకుపోయే సౌలభ్యం ఆమె లైంగిక అనుభవానికి ప్రత్యక్ష నిష్పత్తిలో ఉంటుందని భావిస్తారు. అందువల్ల, వేళ్లు సులభంగా లోపలికి జారిపోతే, స్త్రీ లైంగికంగా చురుకుగా ఉందని భావించబడుతుంది మరియు వేళ్లు చొచ్చుకుపోవడంలో విఫలమైతే లేదా చొచ్చుకుపోవడంలో ఇబ్బందిని కనుగొంటే, ఆమె హైమెన్ చెక్కుచెదరకుండా ఉందని భావించబడుతుంది, ఇది ఆమె కన్య అని రుజువవుతుంది.

**27.** భారతీయ సాక్ష్య చట్టములోని సెక్షన్–146ను ఉటంకించడం సముచితం. అది ఇలా ఉంది:——

*146. క్రాస్ ఎగ్జామినేషన్లో చట్టబద్ధమైన ప్రశ్నలు: ఒక సాక్షిని క్రాస్–ఎగ్జామిన్ చేసినప్పుడు, అతన్ని, ఇక్కడ ముందు పేర్కొన్న ప్రశ్నలతో పాటు, ఈ క్రింది విధంగా ఉండే ఏవైనా ప్రశ్నలు అడగవచ్చు:*

(1) అతని నిజాయితీని పరీక్షించడానికి,

(2) అతను ఎవరో మరియు జీవితంలో అతని స్థానం ఏమిటో తెలుసుకోవడానికి, లేదా

(3) అతని పాత్రను గాయపరచడం ద్వారా అతని ఘనతను కదిలించడానికి , అటువంటి ప్రశ్నలకు సమాధానం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అతనిని నేరపూరితం చేయడానికి మొగ్గు చూపవచ్చు లేదా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అతన్ని జరిమానా లేదా జప్తుకు గురిచేయడానికి బహిర్గతం చేయవచ్చు లేదా మొగ్గు చూపవచ్చుః అయితే , అత్యాచారం ఆరోపణలో కోసం లేదా అత్యాచార ప్రయత్న ఆరోపణలో , ఆమె సాధారణ అనైతిక స్వభావం గురించి బాధితురాలి యొక్క క్రాస్ ఎగ్జామినేషన్లో ప్రశ్నలు వేయడం అనుమతించబడదు.

28. పైన పేర్కొన్న నిబంధన ఉన్నప్పటికీ , సమ్మతికి సంబంధించి వైద్య అభిప్రాయం ఏర్పడటానికి దారితీసే రెండు వేళ్ల పరీక్ష బాధితురాలి గత లైంగిక చరిత్రను ఆమె సాక్ష్యానికి భంగం కలిగించడానికి అనుమతిస్తుంది.

29. దాడి సందర్భంలో చేసే అత్యంత అశాస్త్రీయ పరీక్ష పద్ధతుల్లో ఈ పరీక్ష ఒకటి మరియు దీనికి ఫోరెన్సిక్ విలువ లేదు. అత్యాచారానికి ముందు బాధితురాలు లైంగిక సంపర్కానికి అలవాటు పడిందా లేదా అనేది అత్యాచారం జరిగినప్పుడు ఆమె సమ్మతించిందా లేదా అనే దానిపై ఎటువంటి సంబంధం లేదు. భారతీయ సాక్ష్య చట్టంలోను సెక్షన్ 155 ప్రకారం అత్యాచార బాధితురాలు "సాధారణంగా అనైతిక స్వభావాన్ని కలిగి ఉంది" అనే కారణంతో ఆమె విశ్వసనీయతకు భంగం వాటిల్లదు.

30. రెండు వేళ్ళ పరీక్ష రాజ్యాంగ విరుద్ధమైనది. ఇది బాధితురాలి గోప్యత, శారీరక మరియు మానసిక సమగ్రత మరియు హక్కును ఉల్లంఘిస్తుంది. అందువల్ల, ఈ పరీక్ష, నివేదిక సానుకూలంగా ఉన్నప్పటికీ, వాస్తవంగా, సమ్మతి యొక్క ఊహకు దారితీయదు ...."

**18.** FSL నివేదికకు సంబంధించి, పైన పేర్కొన్న విధంగా, దర్యాప్తు అధికారి కి సమర్పించిన MOs.1 నుండి 3 ల లో పంజాబీ దుస్తులు (ఎగువ మరియు దిగువ రెండూ), లోదుస్తుల మరియు మూడు విరిగిన గాజులు ఉంటాయి. బాధితురాలైన ప్రాసిక్యూషన్ సాక్షి, PW. 1 వాంగ్మూలం వైద్య

సాక్ష్యము ద్వారా, ముఖ్యంగా ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (FSL) నివేదిక ద్వారా బలంగా ధృవీకరించబడింది. FSL నివేదిక పరీక్షించిన స్వాబ్ లపై వీర్యం జాడలు ఖచ్చితంగా వీర్యం ఉన్నట్లు కనుగొన్నది, బాధితురాలు లైంగిక సంపర్కానికి గురైనట్లు ఖచ్చితమైన సాక్ష్యము ఉంది.

i) సర్వోన్నత న్యాయస్థానం Re:Assessment of The Criminal Justice System in Response To Sexual Offences (SMW (Cri.) No.04 of 2019, decided on 18.12.2019) ఫోరెన్సిక్ పరీక్షల ప్రాముఖ్యతలను ప్రముఖంగా పేర్కొన్నారు. సంబంధిత పేరా ఈ క్రింది విధ్నగా ఉంది.

> "13. నేరస్థుడిని నేరంతో అనుసంధానించడానికి దర్యాప్తు మరియు విచారణ సమయంలో ఫోరెన్సిక్ పరీక్ష మరియు నివేదికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. DNA శాస్త్రం యొక్క పురోగతి మరియు దాని ఖచ్చితత్వంతో , ఫోరెన్సిక్ పరీక్ష ప్రయోజనం కోసం నమూనాలను సేకరించడం మరియు తగిన పరీక్ష తర్వాత వేగవంతమైన నివేదికలు కేసు యొక్క న్యాయమైన తీర్పుకు చాలా ముఖ్యమైనవి. అత్యాచారానికి సంబంధించిన కేసులలో DNA పరీక్ష మరియు ఫోరెన్సిక్ ఓడోన్టాలజీ వంటి ఇతర ఫోరెన్సిక్ పరీక్షల కోసం నమూనాలను సేకరించడం చాలా అవసరం."

19. ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (FSL) నివేదిక ప్రాసిక్యూషన్ కేసుకు సాక్ష్యంగా నిలుస్తుంది, పంజాబీ దుస్తులు మరియు లోదుస్తుల దిగువ భాగంలో రక్తపు మరకలు ఉన్నాయని ధృవీకరించింది. అదనంగా, గాజు స్లైడ్లు (వస్తువు సంఖ్య 5) మరియు కాటన్ స్వాబ్స్ (వస్తువు సంఖ్య 6 మరియు 7) పై స్పెర్మటోజోవా మరియు వీర్యం జాడలు కనుగొనబడ్డాయి, ఇది బాధితురాలు మరియు నిందితుడి మధ్య లైంగిక చర్య జరిగినట్లుగా సాక్ష్యము అందిస్తుంది.

20. Exs.P11 మరియు P12 గా అంగీకరించబడిన ఇద్దరు నిందితుల సామర్థ్య ధృవీకరణ పత్రాలు ప్రాసిక్యూషన్ కేసును మరింత బలపరుస్తుంది. ముఖ్యంగా, తేదీ 17.03.2013న పరీక్ష నిమిత్తము పంపబడిన FSL నివేదిక, తేదీ 18.03.2013 అందుకున్న FSL నివేదిక ప్రాసిక్యూషన్ కేసుకు మద్దతు ఇస్తుంది.

21. పైన పేర్కొన్న సాక్ష్యాల దృష్ట్యా , మరింత ముఖ్యంగా, Ex.P10-FSLనివేదిక, Ex.P14-సలహా లేఖ కాపీ, Exs.P8 మరియు 9-PW.10-వైద్యుడు జారీ చేసిన ప్రాథమిక

మరియు తుది నివేదికలు, బాధిత బాలికపై లైంగిక దాడి జరిగాయని నిరూపించడానికి వైద్య సాక్ష్యము ప్రాసిక్యూషన్ కు మద్దతు ఇవ్వలేదని, అప్పీలుదారుల తరపు న్యాయవాది వాదనను అంగీకరించలేము.

**తప్పుడు కేసులో నిందితులను ఇరికించడం**

22. పైన చర్చించినట్లుగా, PW.5, నిందితుడు నెంబరు 1 యొక్క అత్త మరియు నిందితుడు నెంబరు 2 యొక్క దగ్గరి బంధువు. అందువల్ల, ఆమె ప్రతికూలముగా మారింది. బాధితురాలి తండ్రి PW.3, తన పెద్ద కుమార్తె వివాహం కోసం PW.5 నుండి Rs.50,000/- మొత్తాన్ని అప్పుగా తీసుకున్నానని అంగీకరించాడు. అది తప్ప, నిందితుడు PW.3 నుండి మరియు PW 2 నుండి కూడా ఏమీ రాబట్టలేదు. PW.3, PW.5 నుండి రూ.50,000/- రుణం తీసుకున్నారని అంగీకరించినందున, PWs.2 మరియు 3 నిందితులిద్దరినీ తప్పుడు కేసులో ఇరికించారని పిటిషనర్లు చెప్పలేరు. PW.5 ప్రకారం, నిందితుడు నెం.1 ఆమె అల్లుడు మరియు నిందితుడు నెం.2 ఆమె అజ్ఞాతవాసి.

i) భారతదేశ సమాజం ,సంస్కృతుల ,ప్రకారం అత్యాచార బాధితురాలి పట్ల ప్రజల అభిప్రాయం కళంకం కలిగిస్తుందో మరియు కల్పిత ఆరోపణను మోపడం, బాధితురాలిపై శాశ్వత ప్రభావం తాత్కాలికంగా ఉండదు, న్యాయస్థానం ప్రాసిక్యూట్రిక్స్ స్వచ్ఛందంగా సంభావ్య పరిణామాలకు లోబడి ఉంటుందనే భావనతో పోరాడుతుంది. బహిష్కరణ మరియు పరిమిత అవకాశాలతో సహా బాధితుడు ఎదుర్కొనే సామాజిక పరిణామాలతో ఈ సంశయవాదం తీవ్రమవుతుంది, బాధితురాలు ఇష్టపూర్వకంగా ఆరోపణను కల్పిస్తాడని చెప్పడం సవాలుగా మారింది.

**ii) రాజిందర్ *వర్సెస్* స్టేట్ ఆఫ్ హెచ్. పి. ((2009) 16 SCC 69)కేసులో, అత్యున్నత న్యాయస్థానం ఈ క్రింది విధంగా స్పష్టంగా అభిప్రాయపడింది:**

> "భారతీయ సంస్కృతి సందర్భంలో, ఒక మహిళ-లైంగిక దాడికి గురైన బాధితురాలు-ఎవరినైనా తప్పుగా ఇరికించడం కంటే నిశ్శబ్దంగా ఉండాలని భావిస్తుంది. అత్యాచారం గురించి ఏదైనా వివరణ ఒక మహిళకు చాలా అవమానకరమైన అనుభవం మరియు ఆమె లైంగిక నేరానికి గురైతే, ఆమె నిజమైన నేరస్థుడిని తప్ప మరెవరినీ నిందించదు. బాధితురాలి యొక్క సాక్ష్యాలను

అభినందిస్తూనే, ఆత్మగౌరవం ఉన్న ఏ మహిళ కూడా తనపై అత్యాచారానికి పాల్పడినట్లు తప్పుడు ఆరోపణలు చేయడం ద్వారా తన గౌరవాన్ని పణంగా పెట్టదని, అందువల్ల సాధారణంగా ఆమె సాక్ష్యాన్ని ధృవీకరించడం అనవసరం మరియు అవసరం లేదని న్యాయస్థానాలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. కానీ, ప్రాసిక్యూషన్ కేసులో అధిక అసంభావ్యత కారణముగా , లైంగిక నేరాల కేసులో శిక్ష అనేది ప్రాసిక్యూట్రిక్స్ యొక్క ఏకైక సాక్ష్యం ఆధారంగా ఉండవచ్చు. అత్యాచారం జరిగిన ప్రతి కేసులోనూ సాక్ష్యాధారాలు న్యాయపరమైన విశ్వసనీయతలో తప్పనిసరి భాగం కాదని, బాధితురాలి ప్రైవేట్ భాగాలపై గాయాలు లేకపోవడాన్ని సమ్మతి రుజువుగా పరిగణించవచ్చని పేర్కొంది."

iii) పై చర్చ మరియు పై నిర్ణయంలో నిర్దేశించిన సూత్రం దృష్ట్యా , PWs.2 మరియు 3 నిందితులిద్దరినీ తప్పుడు కేసులో ఇరికించే ప్రశ్నను అంగీకరించలేము , అది కూడా అత్యాచారం కేసులో.

## ట్రయల్ కోర్టు తీర్పు:

23. PW.1 యొక్క ప్రవర్తనను ట్రయల్ కోర్టు రికార్డు చేసింది, బాధిత బాలిక సాక్ష్యం అంతటా ఏడుస్తోందని ఆమె సాక్ష్యాన్ని రికార్డ్ చేసింది. PW.1 తన సాక్ష్యములో ఆమె తండ్రి తాగుబోతు అని పేర్కొంది. ఆమె తల్లి, సోదరుడు మరియు వదిన తీర్థయాత్ర కోసం వేములవాడకు వెళ్లారు. నిందితులిద్దరూ PW.3, బాధితురాలికి దగ్గరి బంధువులు. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకుని, బాధితురాలి తండ్రి PW.3 తాగుబోతు కావడంతో వ్యవసాయ పొలానికి తీసుకెళ్లి తాగించి బాధిత బాలికను తన ఇంటికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. PW.1–బాధిత బాలిక, PW.3, ఆమె తండ్రి మరియు ఆమెను పరీక్షించిన వైద్యుడు PW.10 యొక్క సాక్ష్యాలు దీనికి మద్దతు ఇస్తున్నాయి. Exs.P8 మరియు 9 ప్రాథమిక మరియు తుది నివేదికలు . Ex.P10–FSLనివేదిక కూడా ప్రాసిక్యూషన్ కేసుకు మద్దతు ఇచ్చింది.

i) మౌఖిక మరియు వ్రాతపూర్వక సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత, ట్రయల్ కోర్టు నిందితులను దోషిగా నిర్ధారించింది. సాక్ష్యాధారాలను పరస్పర విరుద్ధంగా పరిగణించలేమని ట్రయల్ కోర్టు తేల్చి చెప్పింది. భయంకరమైన పరిణామాలు, బెదిరింపు మరియు ఆమె సమ్మతికి వ్యతిరేకంగా ఆమెపై బలవంతంగా లైంగిక దాడి/అత్యాచారం జరిగిందని, PW.1 యొక్క

సాక్ష్యము బలంగా ఉంది. ట్రయల్ కోర్టు నేరం జరిగిన ప్రదేశాన్ని, నేర వివరాలు మొదలైనవాటిని కూడా పరిశీలించి, ఒక ఇల్లు పశ్చిమాన నిర్మాణంలో ఉందని, మరొక ఇల్లు రహదారికి అవతలి వైపున ఉందని, ఒక శ్రీ బండారి చంద్రయ్య ఇల్లు తూర్పువైపు చాలా దూరంలో ఉందని తెలిపింది. అందువల్ల, PW. 1-ఇంటి లోపలి నుండి బాధిత బాలిక యొక్క అరుపులు పొరుగువారు, ముఖ్యంగా బాధితురాలి ఎదురు ఇంట్లో నివసిస్తున్న పొరుగువారు కూడా వినలేరు. అందువల్ల, ట్రయల్ కోర్టు వివరణ సాక్ష్యము పరిగణనలోకి తీసుకోవడం మరియు సరైన కారణాల ఆధారంగా ఉంది.

ii) సంఘటన జరిగిన సమయం తెల్లవారుజామున 1.00 గంటలకు, అంటే 16.03.2013 లో తెల్లవారుజామున అని సూచించడం కూడా సముచితం. PWs.2 మరియు 3 యొక్క సాక్ష్యము నమ్మదగినవి కావు అనే అప్పీలుదారుల వాదనను కూడా ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకుంది మరియు PW. 2, తల్లి, PW.3, తండ్రి మరియు బాధిత బాలిక యొక్క వదిన PW. 4లు, PW. 1 పై అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ, ఇటువంటి కేసులో నిందితులను ఇరికించలేరని ఒక నిర్ధారణకు ఇచ్చింది. సంఘటన జరిగిన సమయంలో, PW.1 10వ తరగతి చదువుతోందని, ఆమె పెళ్లికాని అమ్మాయి అని గమనించడం సముచితం. అందువల్ల, పిటిషనర్లు చెబుతున్నట్లుగా PWs.2 మరియు 3, నిందితులను తప్పుడు కేసులో ఇరికించే ప్రశ్నే ఉత్పన్నం కాదు.

iii) నిందితులు నెం.1, 2 ఆమెపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డారని బాధితురాలి సాక్ష్యాధారాలు స్పష్టంగా ఉన్నప్పటికీ, ఆమె యోని ఒక వేలిని అంగీకరించడం PW.1 యొక్క సాక్ష్యాన్ని రుజువు చేస్తుందనే పిటిషనర్ల న్యాయవాది వాదన సహేతుకం కాదని ట్రయల్ కోర్టు అభిప్రాయపడింది. PW.10 బాధితురాలిని పరీక్షించినప్పుడు, ఆమెకు కన్నెపొర లేదని మరియు ఆమె యోని లో ఒక వే లు వెళ్లగలిగిందని మరియు గర్భస్థ శిశువు ఉన్నట్లు , బాధితురాలి వయస్సు కేవలం 15 సంవత్సరాలు మాత్రమే అని మరియు బలహీనంగా ఉన్నట్లు చూపిస్తుందని వైద్య ఆధారాలు వెల్లడిస్తున్నాయి. డాక్టర్ రెండు గాజు స్లైడ్లపై స్వాబ్ లు మరియు స్మెర్స్ లను సేకరించి FSLకు పంపారు. దర్యాప్తు అధికారి బాధితురాలి ఎగువ మరియు దిగువ రెండింటి పంజాబీ దుస్తులను సేకరించారు. ఆమెపై అత్యాచారానికి పాల్పడినప్పుడు , ఆమె పంజాబీ దుస్తులను కూడా నిందితులు చింపేశారని PW.1 యొక్క సాక్ష్యం స్పష్టంగా చూపిస్తుంది. దీనిని ట్రయల్ కోర్టు ముందు ప్రదర్శించినప్పుడు, PW. 1 దుస్తులు, ముఖ్యంగా ఎగువ భాగం చిరిగిపోయి ఉంది. బాధితురాలిపై కొంత శారీరక హింస జరిగినట్లు ఇది చూపిస్తుంది.

iv) బాధితురాలి దుస్తులు మరియు లోదుస్తుల వంటి స్వాధీనం చేసుకున్న వస్తువులు, గాజులు, స్మెర్లు మరియు స్వాబ్స్ సేకరించి FSLకు పంపారని, పంజాబీ డ్రెస్ యొక్క ఎగువ భాగాన్ని ఐటెమ్ నంబర్ 1 గా గుర్తించినట్లు ట్రయల్ కోర్టు మరో నిర్ధారణను ఇచ్చింది. ఈ సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న ట్రయల్ కోర్టు, బాధితురాలు లైంగిక సంపర్కానికి గురైనట్లు ఒక నిర్దిష్ట నిర్ధారణకు వచ్చింది. PW.1 యొక్క సాక్ష్యము, డాక్టర్ మరియు FSLనివేదిక యొక్క సాక్ష్యము ద్వారా స్పష్టంగా ధృవీకరించబడింది. లైంగిక సంపర్కం చేయడానికి బాధితురాలి సమ్మతి లేదని కూడా ట్రయల్ కోర్టు పరిగణించింది. అయితే, సంఘటన జరిగిన తేదీ నాటికి బాధితురాలికి 15 సంవత్సరాలు ఉన్నందున ఆరోపించిన సమ్మతికి ఎటువంటి ఔచిత్యం లేదు. ట్రయల్ కోర్టు గాయాలకు సంబంధించి వైద్య సాక్ష్యము మరియు FSLనివేదికతో ఒక నిర్ధారణను ఇచ్చింది.

v) పైన పేర్కొన్న చర్చను దృష్టిలో ఉంచుకుని, ట్రయల్ కోర్టు మొత్తం సాక్ష్యములను పరిగణనలోకి తీసుకున్న తరువా,త అప్పీలుదారులను దోషిగా నిర్ధారించింది. ఆక్షేపిత తీర్పు సహేతుకమైనది మరియు సుస్థాపితమైనది. అప్పీలుదారులు పైన పేర్కొన్న సహేతుకమైన మరియు సుస్థాపితమైన తీర్పులో జోక్యం చేసుకోవడానికి , ఏదేని కేసును రూపొందించడంలో విఫలమయ్యారు.

vi) అప్పీలుదారులు చేసిన నేరం ఘోరమైనది మరియు తీవ్రమైన స్వభావం కలిగి ఉంది.

**ఎ) స్టేట్ ఆఫ్ పంజాబ్ వర్సెస్ రాందేవ్ సింగ్ ((2004) 1 SCC 421) కేసులో** సుప్రీంకోర్టు ఈ అంశాన్ని విచారించి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం అత్యాచారం బాధితురాలి ప్రాథమిక హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొంది. కాబట్టి, న్యాయస్థానాలు ఇటువంటి కేసులను కఠినంగా, పరిష్కరించాలి. లైంగిక హింస అనేది అమానవీయ చర్యగా కాకుండా , స్త్రీ యొక్క గోప్యత మరియు పవిత్రత హక్కుపై చట్టవిరుద్ధమైన చొరబాటు. ఇది ఆమె అత్యున్నత గౌరవానికి తీవ్రమైన దెబ్బ మరియు ఆమె ఆత్మగౌరవాన్ని మరియు గౌరవాన్ని కూడా దెబ్బతీస్తుంది. ఇది బాధితురాలిని కించపరుస్తుంది మరియు అవమానిస్తుంది మరియు బాధితురాలు నిస్సహాయ అమాయక బాలిక లేదా మైనర్ అయినప్పుడు , ఇది బాధాకరమైన అనుభవాన్ని కలిగిస్తుంది. అత్యాచారం చేసేవాడు శారీరక గాయాలను కలిగించడమే కాకుండా, స్త్రీ యొక్క అత్యంత ప్రతిష్టాత్మకమైన స్థానం అంటే ఆమె గౌరవం, కీర్తి మరియు పవిత్రతపై మచ్చను తెస్తాడు . అత్యాచారం అనేది ఒక మహిళా వ్యక్తికి వ్యతిరేకంగా చేసే నేరం మాత్రమే కాదు, మొత్తం

సమాజానికి వ్యతిరేకంగా చేసే నేరం. ఇది మానవ ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా చేసిన నేరం మరియు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ – 21 కింద హామీ ఇవ్వబడిన అత్యంత విలువైన ప్రాథమిక హక్కును కూడా ఉల్లంఘిస్తుంది. **లిల్లు** *వర్సెస్* **హర్యానా రాష్ట్రం** ((2013) 14 SCC 643) కేసులో కూడా అత్యున్నత న్యాయస్థానం ఈ సూత్రాన్ని పునరుద్ఘాటించింది.

**అప్పీలుదారులు సూచించిన తీర్పులు :**

24. **ప్రేమ్ నారాయణ్** *వర్సెస్* **స్టేట్ ఆఫ్ మధ్య ప్రదేశ్ (2006 AIR SCW 6424)**కేసులో, అత్యున్నత న్యాయస్థానం ప్రత్యక్ష సాక్షి యొక్క సాక్ష్యాన్ని పరిగణించింది. ప్రత్యక్ష సాక్షుల వాదనలలో తీవ్రమైన వైరుధ్యాలు ఉన్నందున, అది నమ్మదగినది కాదని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ప్రస్తుత కేసులో, బాధితురాలి వాదనలో తీవ్రమైన వైరుధ్యాలు లేవు. వైరుధ్యాలు ఏవైనా ఉంటే, స్వల్ప స్వభావం కలిగి ఉంటాయి. అందువల్ల, ఈ కేసు వాస్తవాలు ప్రస్తుత కేసు వాస్తవాలకు భిన్నంగా ఉన్నాయి.

**i) ప్రతాప్ మిశ్రా** *వర్సెస్* **ఒరిస్సా రాష్ట్రం (AIR 1977 SC 1307) కేసులో, వాస్తవాలు ఏమిటంటే,** బాధితురాలు ఒక ఎదిగిన మరియు అనుభవజ్ఞురాలైన గర్భిణి. ముగ్గురు నిందితులు ఆమెతో ఒకదాని తరువాత మరొకరు బలవంతంగా, హింసాత్మకంగా లైంగిక సంబంధం పెట్టుకున్నారని, ఫలితంగా 4 లేదా 5 రోజుల తర్వాత ఆమె గర్భస్రావం అయిందని ఆరోపణలు ఉన్నాయి. యోని నుండి కొంత రక్తస్రావం తప్ప ఏ నిందితుడికి లేదా బాధితురాలికి ఎటువంటి గాయం కాలేదు. అందువలన, ఎటువంటి గాయం లేనప్పుడు , వీలైతే బాధితురాలి సమ్మతిని యొక్క నిర్ధారణ చేయవచ్చు. ప్రస్తుత కేసు తీర్పులోని పేరా No.29, MOs.1 నుండి 4 వరకు ఉన్న సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న ట్రయల్ కోర్టు ముందు పంజాబీ దుస్తులను ప్రదర్శించినప్పుడు, బాధితురాలి దుస్తులు ముఖ్యంగా ఎగువ భాగం చిరిగిపోయిందని, ఇది బాధితురాలిపై కొంత శారీరక హింస జరిగినట్లు చూపిస్తుందని ఒక నిర్దిష్ట నిర్ధారణను ఇచ్చింది. బాధితురాలి దుస్తులు, లోదుస్తుల వంటి స్వాధీనం చేసుకున్న వస్తువులు, గాజులు, స్మెర్లు, స్వాబ్స్ సేకరించి FSLకు పంపారు. FSLకోసం పంపిన వస్తువులను మరియు FSLనివేదికను కూడా పరిగణనలోకి తీసుకున్న ట్రయల్ కోర్టు, PW. 1 లైంగిక సంపర్కానికి గురైనట్లు ఒక నిర్దిష్ట నిర్ధారణకు వచ్చింది. అందువల్ల, ఈ కేసు వాస్తవాలు ప్రస్తుత కేసు వాస్తవాలకు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి.

ii) **దిలీప్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్య ప్రదేశ్(2001 (2) ALD (Crl.) 706 (SC)) కేసులో**, బాధితురాలి పై ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడ్డారని నిందితులపై అభియోగం ఉంది. సాక్ష్యము పరిశీలించినప్పుడు, ప్రాసిక్యూట్రిక్స్ సాక్ష్యము ఇతర సాక్ష్యాలతో పోల్చడం నమ్మశక్యం కాదని అత్యున్నత న్యాయస్థానం తేల్చింది. పైన పేర్కొన్న తీర్పులోని పేరా నెం.9లోని వాస్తవాలను, అత్యున్నత న్యాయస్థానం పరిశీలించింది. ప్రస్తుత కేసులో, PW. 1-బాధితురాలి వాదనకు PW.10/ వైద్యుడు వైద్య సాక్ష్యము మరియు Exs.P8 మరియు P9-ప్రాథమిక మరియు తుది నివేదికలు మరియు Ex.P10.FSL నివేదికలు మద్దతు ఇస్తున్నాయి. అందువల్ల, పైన పేర్కొన్న నిర్ణయంలోని వాస్తవాలు ప్రస్తుత కేసులోని వాస్తవాలకు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి.

**ముగింపు :**

25. పైన పేర్కొన్న చర్చను దృష్టిలో ఉంచుకుని, ట్రయల్ కోర్టు మొత్తం సాక్ష్యమును పరిగణనలోకి తీసుకున్న తరువాత అప్పీలుదారులను దోషిగా నిర్ధారించింది. వివాదాస్పద తీర్పు సహేతుకమైనది మరియు సుస్థాపితమైనది. అప్పీలుదారులు చెప్పిన సహేతుకమైన మరియు సుస్థాపితమైన తీర్పులో జోక్యం చేసుకోవడానికి ఏదేని కేసును రూపొందించడంలో విఫలమయ్యారు. అందువల్ల, ప్రస్తుత క్రిమినల్ అప్పీల్ విఫలమవుతుంది మరియు కొట్టివేయబడుతుంది.

i) వరంగల్ లోని(ట్రయల్ కోర్టు) లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం -కమ్- 1వ అదనపు సెషన్స్ జడ్జి , కేసుల విచారణ కోసం ప్రత్యేక న్యాయమూర్తి ప్రత్యేక S.C.No.3/2013లో తేదీ 28.03.2014న విధించిన నేరారోపణ మరియు జైలు శిక్షలను ధృవీకరిస్తూ, ప్రస్తుత క్రిమినల్ అప్పీల్ తదనుగుణంగా కొట్టివేయబడింది.

**బాధితురాలికి పరిహారం:**

26. ఏదేమైనా , ట్రయల్ కోర్టు PW.1 కు ఎటువంటి బాధిత నష్టపరిహారాన్ని ఇవ్వలేదని గమనించడం సముచితం. సంఘటన జరిగిన తేదీ నాటికి బాధితురాలి వయసు(15) సంవత్సరాలు. Exs.P6 మరియు P7లు వరుసగా పుట్టిన తేదీ సర్టిఫికేట్ మరియు అడ్మిషన్ రిజిస్టర్ యొక్క సారం మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయిన PW.9 యొక్క సాక్ష్యము అదే

విషయాన్ని వెల్లడిస్తుంది. అందువల్ల, POCSO చట్టములోని సెక్షన్-33 (8) ప్రకారం, బాధితురాలికి నష్టపరిహారం పొందే హక్కు ఉంది.

i) POCSO చట్టము యొక్క సెక్షన్-33 (8) మరియు రూల్-9లోని 2020 రూల్స్ ప్రకారం, బాధితురాలికి పరిహారాన్ని నిర్ణయించే అధికారం ప్రత్యేక కోర్టుకు ఉంది మరియు ఆ నిర్ణయాన్ని ప్రకారం పరిహార మొత్తాన్ని పంపిణీ చేయడము కొరకు దానిని కు పంపుతుంది. ప్రత్యేక న్యాయస్థానం నిర్ణయించిన పరిహారాన్ని అమలు చేయడానికి DLSAకు చట్టపరమైన బాధ్యత ఉంది.

**ii) నిపుణ్ సక్సేనా** *వర్సెస్* **యూనియన్ ఆఫ్ ఇండియా ((2019) 2 SCC 703)** కేసులో అత్యున్నత న్యాయస్థానం క్రింది విధంగా తీర్పు ఇచ్చింది:

> "FIR నమోదు చేయడం ద్వారా, చట్టము కింద ఏదైనా నేరం జరిగినట్లు సమాచారం అందిన తరువాత ప్రత్యేక న్యాయస్థానం తనంతట తానుగా లేదా బాధితురాలి దరఖాస్తుపై సహాయము లేదా పునరావాసము కోసం బాలుర తక్షణ అవసరాలపై విచారణ చేయాలి మరియు బాధితురాలితో సహా ఇతర బాధిత పక్షాలకు విచారణకు అవకాశం ఇచ్చిన తరువాత మధ్యంతర పరిహారం లేదా బాలుర పునరావాసము కోసం తగు విధముగా ఉత్తర్వులను జారీ చేయాలి. విచారణ ముగింపులో , నిందితుడిని దోషిగా నిర్ధారించినా , నిర్ధారించకపోయిన లేదా నేరం చేయడం వల్ల బాధితురాలు నష్టానికి లేదా గాయానికి గురైందని సంతృప్తి చెందితే, నిందితుడిని గుర్తించని లేదా పారిపోయిన కేసులలో ప్రత్యేక న్యాయస్థానం బాధితురాలికి న్యాయంగా మరియు సహేతుకమైన నష్టపరిహారాన్ని అందిస్తుంది. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ నిబంధనలు, 2012 లోని రూల్ 7 (3) లో పేర్కొన్న విధంగా బాధితురాలు అనుభవించిన నష్టం మరియు గాయం మరియు ఇతర సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకొని పరిహార యొక్క పరిమాణాన్ని నిర్ణయించాలి మరియు బాధితుల నష్టపరిహార నిధిలో సూచించిన కనీస మొత్తాలకు పరిమితం చేయబడదు. మధ్యంతర/తుది

పరిహారం బాధితుల పరిహార నిధి నుండి లేదా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , 1973 ( sic) లోని సెక్షన్ 357 A కింద స్థాపించబడిన ఏదైనా ఇతర ప్రత్యేక పథకం /నిధి నుండి లేదా ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం ద్వారా రాష్ట్ర న్యాయ సేవల అధికారులు లేదా జిల్లా సేవల అథారిటీ ద్వారా చెల్లించబడుతుంది. తక్షణ కేసులో మధ్యంతర లేదా తుది పరిహారాన్ని ఇవ్వడానికి కోర్టు నిరాకరిస్తే , అలా చేయకపోవడానికి గల కారణాలను నమోదు చేయాలి. అలా చెల్లించిన మధ్యంతర పరిహారం, చట్టంలోని సెక్షన్ 33 (8) ప్రకారం విచారణ ముగింపులో ప్రత్యేక కోర్టు ఇచ్చిన తుది పరిహారంతో సర్దుబాటు చేయబడుతుంది.

ii) పైన పేర్కొన్న చర్చ మరియు అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించిన సూత్రాన్ని దృష్టిలో ఉంచుకుని, బాధితురాలికి పరిహారాన్ని నిర్ణయించడానికి సంబంధించిన విషయాన్ని లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టము కేసుల విచారణ కోసం ప్రత్యేక న్యాయమూర్తి–కమ్–1వ అదనపు సెషన్స్ జడ్జి, వరంగల్ గారికి పంపారు, బాధితురాలికి చెల్లించాల్సిన పరిహారాన్ని నిర్ణయించే ఆదేశంతో (PW 1) POSCO చట్టము యొక్క సెక్షన్–33 (8) మరియు రూల్స్, 2020 లోని రూల్–9 ప్రకారం ఈ సంఘటన 15.03.2013 న జరిగినందున, ఈ తీర్పు కాపీని అందుకున్న తేదీ నుండి మూడు (03) నెలల్లోపు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీతో సంప్రదించి ఈ చెల్లింపులు పూర్తి చేయాలని ప్రత్యేక కోర్టు/ట్రయల్ కోర్టును ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

అప్పీల్లో పెండింగ్లో ఉన్న వివిధ దరఖాస్తులు, ఏవైనా ఉంటే, వాటికి ముగింపు పలుకుతున్నాము.